విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 14, నవంబర్ 2022

పాదయాత్రను అడ్డుకుంటే వెనక్కు తగ్గే ప్రసక్తి లేదు

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : భారీ వర్షాల వలన ఎంత మంది రైతులు నష్టపోయారో తెలుసుకోలేని అసమర్థ స్థితిలో ప్రభుత్వం ఉందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రైతు కోసం తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గంలో మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన పాదయాత్ర 2వ వారం రామగిరి మండలంలో కొనసాగింది. ఆది వారం జరిగిన పాదయాత్రకు రైతుల నుంచి అనూహ్యస్పందన కనిపించింది. ఉదయం గరిమేకలపల్లి నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఎం.సి.పల్లి, తిమ్మాపురం, పెద్ద కొండాపురం, చిన్న కొండాపురం, మక్కినవారిపల్లి, పెదయ్యగారి కొట్టాల, పేరూరు డ్యామ్ కాలనీ నుంచి పేరూరు వరకు సాగింది. సుమారు 18కిలోమీటర్ల మేర పాదయాత్ర జరిగింది. ప్రతి గ్రామంలో రైతులను కలుసుకుని వారికి జరిగిన పంట నష్టంను.. ప్రస్తుతం పంటల పరిస్థితి అలాగే ప్రభుత్వం నుంచి అందుతున్న సాయం గురించి ఆరా తీశారు. చాలా మంది రైతులు వాణిజ్య పంటల సాగుకు డ్రిప్ పరికరాలు సప్లై చేయలేదనే ఆవేదనతో పాటు ఈ ఏడాది ఇన్సూరెన్స్ విషయంలో చాలా అన్యాయం జరిగిందన్న విషయాన్ని సునీత దృష్టికి తీసుకెళ్లారు. పంట నష్టం అంచనా వేయడానికి వ్యవసాయశాఖ సిబ్బంది వచ్చారా అన్నది ఆరా తీశారు.సాయంత్రం పేరూరులోని డా.బిఆర్.అంబేడ్కర్ విగ్రహానికిరైతుల సమస్యల మీద వినతి పత్రం అందజేశారు.

రైతుల కోసం జైలుకు వెళ్లడానికైనా సిద్ధం : మాజీ మంత్రి పరిటాల సునీత

రైతులు సమస్యల్లో ఉన్నప్పుడు వారి కష్టాలు తెలుసుకునేందుకు నేను పాదయాత్ర చేస్తుంటే.. ఎమ్మెల్యే అనుమతులు ఇవ్వొద్దని పోలీసులకు చెబుతున్నారని పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఏమైనా యుద్ధాలు చేయడానికి వెళ్తున్నానా..లేక గొడవలు చేయడానికి వెళ్తున్నానా అంటూ సునీత ప్రశ్నించారు. రైతుల సమస్యలు తెలుసుకోవడం వారికి అండగా నిలబడటం ప్రతిపక్షాలుగా మాకు బాధ్యత ఉందని.. పాద యాత్రను ఆపాలని చూస్తే మేము వెనక్కు తగ్గమని హెచ్చరించారు. పోలీసులు కేసులు పెట్టినా..జైలుకు పంపినా మేము పాదయాత్ర చేసి తీరుతామని యాత్ర ప్రారంభ సమయంలో సునీత స్పష్టం చేశారు. పోలీసులంటే మాకు కూడా గౌరవమని..వారు పరిధి దాటి వ్యవహరించినప్పుడే విమర్శలు ఉంటాయన్నారు. భారీ వర్షాలతో రైతులు నష్టపోతే ప్రజాప్రతినిధులు ఒక్కరైనా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి పంటలను చూస్తే ఎంత నష్టపోయారన్నది తెలిసేదని సునీత అన్నారు. ఒక్కో ఎకరానికి 20 నుంచి 30వేలు పెట్టుబడి అయితే.. ఇన్సూరెన్స్ 2వేలు గరిష్ఠంగా నాలుగు వేలు వచ్చిందన్నారు. తాజాగా భారీ వర్షాల కారణంగా వేరుసెనగ, టమోటా, మిర్చి, బొప్పాయ ఇతర ఉద్యాన పంటలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుతం నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 30 నుంచి 50వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను క్షేత్రస్థాయిలో తెలుసుకున్న అంశాలతో ప్రభుత్వానికి రైతుల తరుపున లేఖ రాస్తామని సునీత తెలిపారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర - శింగనమల : రాష్ట్రంలో రజకులను ఎస్సీ జాబితా లో చేర్చి విద్య ఉపాధి ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్లు వర్తింప జేయాలని డిమాండ్ చేస్తూ ఏపిరజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి.లింగమయ్య ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షలకు పైగా రజకులు ఉన్నారని, వీరు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో అవకాశాలు లేక వెనుకబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పై డిమాండ్ల సాధనకై ఈనెల 21వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని,జిల్లావ్యాప్తంగా ఉన్న రజకులందరూ ఈ బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని తద్వారా తమ హక్కుల సాధనకై ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి హరికృష్ణ,జిల్లాఉపాధ్యక్షులుసినాగప్ప,మండలఅధ్యక్షులుసి నాగరంగయ్య, చిదంబరప్ప,నాగేశం జయరాముడు, శీన, నారాయణస్వామి, హనుమంతు, వీరాంజి, వీరాంజనేయులు, వరదరాజులు, బాలు,గంపన్న, వెంకటేశులు, నారాయణప్ప, వెంకటరాముడు, లక్ష్మన్న పాల్గొన్నారు.

రోడ్డు ఎక్కిన కాలనీ మహిళలు

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల కేంద్రంలో ఎస్సీ మాలా కాలనీ నీటి సరఫరా బంద్ అయ్యి. తాగునీటి కోసం తల్లడిల్లుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని మహిళలు ఖాళీ బిందెలతో 47 జాతీయ రహదారిపై ఆందోళన చేశారు. వారం రోజులుగా నీటి సరఫరా లేదు. గొంతు తడుపుకోవడానికి నీరు లేదని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. దాంతో మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన తెలిపారు. స్థానిక మహిళలు సిపిఐ సీనియర్ నాయకులు చన్నరాయుడు మాట్లాడారు. తమ కాలనీలో వారం రోజులుగా తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. మంచి నీరు సరఫరా చేయాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.సంబంధించిన అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ పాడైపోవడంతో నీటి సరఫరా కావడం లేదన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు ఎస్సై సురేష్ బాబు వెంటనే ఆర్ డబ్యుఎస్ అధికారులకుమాట్లాడి వారు సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు మహిళలు ఆందోళన విరమించారు.

ఘనంగా గౌరి దేవికి పూజలు

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని ప్రతి ఏటా కార్తీక మాసంలో పౌర్ణమి రోజు మహిళలు అత్యంత వైభవంగా ఆదివారం సాయంత్రం మహిళలు పెద్ద ఎత్తున కల్లే గౌరి దేవికి చెక్కర హారతులతో పూజలు నిర్వహించారు. కల్లే గౌరమ్మ దేవి దర్శనం యువనేత భీమరెడ్డి : విడపనకల్లు మండల హావళిగి గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నా కల్లే గౌరమ్మ దేవి ఆలయం నందు కల్లే గౌరమ్మ దర్శనం చేసుకొని జిల్లా కబడ్డీ ప్రెసిడెంట్ వై భీమరెడ్డి. వైఎస్సార్ సీపీ నాయకులు. రామురెడ్డి గోపాల్ రెడ్డి డిష్ హనుమంతు రెడ్డి గౌని యుగంధర్ రెడ్డి బ్రహ్మానంద రెడ్డి భూమ వన్నూరు స్వామి. ఓబులేసు. మడకశిర నరసింహులు. భూమ విజయ్. హెూటల్ నాగరాజు దేవేంద్ర. చంద్ర. నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

విశాలాంధ్ర-ఉరవకొండ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత 18 రోజులుగా 750 గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేసే 572 మంది కార్మికులు సమ్మె చేస్తుంటే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల సర్వత్ర నిరసన వ్యక్తమవుతోంది. గత 24 సంవత్సరాలుగా ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా చాలీచాలని జీతాలతో కరోనా లాంటి సమయంలో కూడా ప్రజలకు తాగునీటిని సరఫరా చేసిన శ్రీ సత్య సాయి తాగునీటిని సప్లై చేసే కార్మికులు వారికి న్యాయంగా రావలసిన గ్రాట్యుటీ, బకాయివేతనాలు, గుర్తింపు కార్డులు అలాగే వేతన సవరణ చేయాలని సమ్మె చేస్తున్నారు. వీరి సమ్మెకు సిపిఐ, సిపిఎం పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాల్సిన ప్రభుత్వము మరియు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు కార్మికుల యొక్క సమ్మె వల్ల అనేక గ్రామాల్లో తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. అయినప్పటికీ కూడా అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ కార్మికులకు న్యాయం చేయడానికి ముందుకు రాకపోవడమే కాకుండా కార్మికులను బెదిరించి అరెస్టులు చేసి సమ్మెను అణిచివేయడానికి ప్రయత్నించడం పట్ల జిల్లాలోని వామపక్ష పార్టీలు కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ తీసుకొని కార్మికులు న్యాయంగా అడుగుతున్న డిమాండ్లను పరిష్కరించి ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

చిల్లర రాజకీయాలు వీడండి

విశాలాంధ్ర-గుంతకల్లు : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నవరత్నాల పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క లబ్ధిదారులకు అందజేశామని రాష్ట్రంలో మూడు లక్షల 25వేల అర్హులకు ఇంటి నిర్మాణాలు చేపట్టామని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వైయస్సార్ పార్టీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై.వి.ఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు పూర్తి స్థాయిలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి 5 లక్షల నుండి ఆరు లక్షల వరకు విలువచేసే ఇళ్లను లబ్ధిదారులకు చేకూరుస్తూ అన్ని హక్కులు కల్పించేందుకు రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తున్న సమయంలో కొంతమంది చిల్లర రాజకీయాలు చస్తూ పవన్ కళ్యాణ్ గతంలో చంద్రబాబు బిజెపి లతో కలిసి పనిచేసిన సందర్భంలో చంద్రబాబు పరిపాల నచ్చక బయటికి వచ్చి మళ్లీ ఇప్పుడు చంద్రబాబు దత్తపుత్రుడిగా చేరాడని గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు 606అమలు చేశాడా లేదా అని ప్రశ్నించకుండా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడులక్షల25వేల ఇల్లు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇల్లు నిర్మించి ఇచ్చే ప్రక్రియలో ముందుకు పోతుందని ఇటువంటి సమయంలో పవన్ కళ్యాణ్ జగనన్న ఇళ్ల పరిశీలనకు వెళ్లే ప్రక్రియ పెట్టడని జగనన్న ఇల్లలను అమ్ముతున్నారనే తప్పుడు ప్రచారంతో పరిశీలనకు వెళ్తున్నారని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్‌రామలింగప్ప పాల్గొన్నారు.

సామాన్యుల అగచాట్లు పట్టించుకునేవారు లేరా.?

విశాలాంధ్ర - తాడిపత్రి : గన్నే వారి పల్లి కాలనీలోని గౌసియా మసీద్ కాలనీ వాసులు వర్షపు నీరు, మురుగునీరు వెళ్లడానికి కాలవలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు మాట్లాడుతూ దాదాపు రెండు సంవత్సరాల కిందట తమ కాలనీలో సిమెంట్ రోడ్డు వేశారు. కాలవలు ఏర్పాటు చేయడం మరిచిపోయారు. దీంతో వర్షంనీరు, మురుగునీరు వెళ్లడానికి దారి లేక నీరంతా ఖాళీ స్థలాల్లోకి వెళ్లి,పాచిపట్టి కుంటలా ఏర్పడతోందన్నారు. ఈ నీరంతా రోడ్డుపైన చేరడంతో రోడ్డు పైన తిరిగే వృద్ధులు జారి పడుతున్నారన్నారు. ఈ కుంటలోకి పాములు, మండ్రేగబ్బలు లాంటి విష పురుగులు చేరి రాత్రి సమయాలలో బయటికి వెళ్లాలంటే భయం భయంగా తిరుగుతున్నామన్నారు. ఈ మురుగు నీరు, వర్షపు నీరు ఎక్కువ కాలం ఉండడంతో దోమలు ఉత్పన్నమై విష జ్వరాలు ప్రబలమై ప్రజలంతా అనారోగ్యపాలవుతున్నారన్నారు. దీంతో చికిత్సకు ఆసుపత్రులకు వెళ్లి వేలకు వేలు డబ్బులు ఖర్చు చేసుకొని ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సమస్య దాదాపు రెండు సంవత్సరాల నుండి ఈ విధంగా ఇబ్బంది పడుతూ భయం గుప్పెట్లో కాలనీవాసుల మంతా జీవిస్తున్నామన్నారు. పంచాయతీ అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదన్నారు. ఈ సమస్యను కొన్ని పత్రికలలో ప్రచురించారు. అధికారులు మాత్రం మా కాలనీకి వచ్చి పరిశీలించారు. కానీ ఎలాంటి పరిష్కారము చూపలేదన్నారు. గత కొద్ది రోజుల కిందట ఎమ్మెల్యే తనయుడు హర్షవర్ధన్ రెడ్డి జన చైతన్య యాత్రలో భాగంగా మా కాలనీకి వచ్చినప్పుడు మా సమస్యను ఆయనకు విన్నవించుకున్నామన్నారు. ఆయన స్పందించి ఈ నీరంతా మోటార్లతో బయటికి కొట్టించారు. కానీ శాశ్వతమైన పరిష్కారము చూపలేదన్నారు. కావున ఉన్నతాధికారులు మా మొర ఆలకించి మా కాలనీకి విచ్చేసి మా సమస్యను కనులారా చూసి పరిష్కారం చూపాలని అధికారులను కోరుకుంటున్నాం. తమ కాలనీలో మురుగనీరు, వర్షపునీరు వెళ్లక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రాత్రి సమయాలలో బయటికి వెళ్లాలంటే విష పురుగులు తిరుగుతున్నాయని భయంతో బయటికి వెళ్లలేక పోతున్నాము. కావున ఉన్నతాధికారులు తమ కాలనీకి కాలువలు ఏర్పాటు చేయాలని మొరపెట్టుకుంటున్నాం.

నూతన ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్ కార్యాలయంలో ఆదివారం ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం వెంకటేష్ ఆధ్వర్యంలో రాయలసీమ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వైకుంఠ రవిచంద్ర హాజరయ్యారు. మొదటగా బస్టాండ్ సర్కిల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల కోసం ప్రతి గ్రామ, మండల, తాలూకా స్థాయిలో కలియతిరిగి ఎస్సీ ఎస్టీల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే ఎస్సీ ఎస్టీల సబ్సిడీ రుణాలు అమలయ్యే విధంగా ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. అనంతరం నియోజకవర్గ, మండలం నూతన కమిటీ ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్ తాడిపత్రి నియోజకవర్గ అధ్యక్షునిగా పి.రాజశేఖర్, ఉపాధ్యక్షుడుగా గుజ్జల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా శివ గంగన్న,కార్యదర్శిగా పెనుగొండ కుమార్ తాడిపత్రి మండల కమిటీ అధ్యక్షుడిగా పెనుగొండ మహేష్ ఉపాధ్యక్షుడిగా నాగ సురేష్ ప్రధాన కార్యదర్శిగా పెనుగొండ వెంకట కృష్ణయ్య కార్యదర్శి పెనుగొండ సతీష్ అధికార ప్రతినిధి ఎం నాగరాజు సెట్టింగ్ రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా యం. బాలకలయప్ప ట్రెజరర్ మేడసారి గంగాధర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పి నాగభూషణం రాయలసీమ కమిటీ సభ్యులు సొరకాయ వెంకటస్వామి పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల వాల్ పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర - పుట్లూరు : పుట్లూరు శాఖా గ్రంథాలయములో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడునని గ్రంథాలయ అధికారి జయ రాములు తెలియజేశారు. ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల గోడ పత్రికలను పుట్లూరు శాఖా గ్రంథాలయంలో గ్రామ సర్పంచ్ ఓబులేసు గ్రామ పెద్దలు పెద్దనారాయణరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందన్నారు. వారోత్సవాల కార్యక్రమ వివరాలను వెల్లడించారు. 14న ప్రారంభ వేడుకలు బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంధాల య ఉద్యమ నాయకులను స్మరించుకోవటం,17నరచయితల సందేశాలు, 18న విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు పోటీల నిర్వహణ, 19న మహిళా సాధికారత పై అవ గాహన, 20న డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన, ముగింపు వారోత్సవాలు విజేతలకు బహుమతుల ప్రదానం జరుగుతాయని తెలిపారు.

అనుమాన స్పదంగా వివాహిత మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ పట్టణానికి చెందిన శిరీష(23) అనే వివాహిత అనుమాన స్పదంగా మృతి చెందింది. అయితే శిరీషను భర్త వినోద్, అత్త మరియు వారి కుటుంబ సభ్యులు కలిసి హత్య చేసినట్లు తమకి అనుమానాలు ఉన్నాయని శిరీష తల్లిదండ్రులు లక్ష్మీదేవి ఓబులేసు,అన్న బండి శివప్రసాద్ ఆరోపించారు. అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రానికి చెందిన శిరీషను ఉరవకొండ పట్టణానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వినోద్‌కి ఇచ్చి రెండు సంవత్సరాల క్రితం వివాహం చేశారు. వీరికి ఒక సంవత్సరం బాబు కూడా ఉన్నాడు. అయితే ఆదివారం తెల్లవారుజామున శిరీష ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ విషయం తెలియడంతో హుటాహుటిన శిరీష తల్లిదండ్రులు బంధువులు ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని శిరీష మృతదేహాన్ని చూసి బోరుణ విలిపించారు. తమ కూతురును హత్య చేశారని ఆత్మహత్య కాదని వారు పేర్కొన్నారు. పెళ్లయిన రెండు సంవత్సరాల నుంచి కూడా తమ కూతురును అనేక రకాలుగా కూడా చిత్రహింసలకు గురి చేశారని ఆరోపించారు. పెళ్లి సమయంలో లక్ష రూపాయల నగుదు, 25 తులాల బంగారాన్ని కట్నంగా ఇచ్చామని, పెళ్లి అయినప్పుడు నుంచి కూడా అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేశారని, తమ కూతురు బాగుండాలని మరో ఐదు సెంట్లు స్థలాన్ని కూడా రిజిస్ట్రేషన్ కూడా చేయించడం జరిగిందని,అయినప్పటికీ కూడా ఏమాత్రం మానవత్వం కనికరం లేకుండా తమ కూతురును దారుణంగా హత్య చేశారని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఏ ఆడపిల్లకు ఇలాంటి అన్యాయం జరగరాదని వారు తెలిపారు. ఉన్న ఒక్క కూతురును ఉన్నతచదువులు చదివించి ఎంతో ప్రేమగా పెంచుకున్నామని, ఇలాంటి మానవ త్వం లేని వారిచేతిలో బలి కావడం తాము జీర్ణించుకోలేకపోతున్నామని వారు బోరుణ విలపించారు.తమ కూతురు చావుకు కారణమైన భర్తవినోద్,తల్లి సుజాత, అక్క భారతి, బావ ధనుంజయ, మేనమామ ప్రకాశలపై కేసు నమోదు చేసిచర్యలు చేపట్టాలని వారు పేర్కొన్నారు.

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం.... శిరీష కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేశామని,ఈజరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తామని ఉరవకొండ రూరల్ సీఐ శేఖర్, ఎస్సై వెంకటస్వామి తెలిపారు.

ఇసుక దోపిడీ ప్రభుత్వానికి కనిపించడం లేదా !

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : వైసిపి తోడేళ్లు ఇసుక అక్రమ రవాణా కోసం స్మశానాల్లో శవాల అస్తిపంజరాలను కూడా వదలకుండా ఎముకలతో సహా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు ఆరోపించారు. ఆదివారం మండలంలోని ఉప్పరహాల్ పంచాయతీ పరిధిలో వేదవతి హగరి నది ఒడ్డున చింత చెట్లలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతు న్నాయని ఆరోపణాల వస్తుండడంతో ఆయన స్థానిక టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. అక్కడ ఉన్నటువంటి గుంతలు నేలకొరిగిన చింత చెట్లను పరిశీలన చేశారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాయదుర్గ నియోజకవర్గంలో వైసిపి తోడేళ్లు స్మశానం కూడా వదిలిపెట్టకుండా పెద్ద ఎత్తున ఇసుక తోడేస్తూ కర్ణాటక రాష్ట్రంలో అమ్ముకుంటున్నారని, ప్రభుత్వానికి పట్టడం లేదా అని ఆరోపించారు. వేదవతి హగరి నది పరివాహక ప్రాంతంలో చుట్టుపక్కల ఉండే నేలను వరప్రసాదంగా వైసీపీ నాయకులకు మారిపోయింది. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నాయకత్వంలో విచ్చలవిడిగా ఇసుక దోపిడీ జరుగుతోంది. గతంలో రాయదుర్గ నియోజకవర్గంలో ఇసుక దోపిడిపై క్షేత్రస్థాయిలో పర్యటన చేసి ప్రభుత్వం దృష్టికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాము, ఇప్పుడు రెండు నెలల నుండి మరోసారి దోపిడి పునారవృత్తమవుతుంది అని మండిపడ్డారు. రాయదుర్గ నియోజకవర్గంలోని వేపరాల, భూప సముద్రం, తిమ్మాలాపురం, కాదులూరు, ఉద్దేహాల్ తదితర ప్రాంతాలలో ఇసుక అక్రమ రవాణా జోరుగా జరుగుతోంది. ఉప్పర హాల్ పంచాయతీలో స్మశానం కోసం కేటాయించిన స్థలంలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి అయినా ఇక్కడ సచివాలయాల సిబ్బంది పోలీసులు మహిళా పోలీసులు రెవెన్యూ సబ్ అధికారులు ఉన్నప్పటికీ ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించారు. కొంతమంది అధికారులు వైసీపీలో కీలక నాయకులు కుమ్మక్కై బళ్లారికి అక్రమ రవాణా చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితమే వైసిపి సర్పంచు కు చెందిన రెండు ట్రాక్టర్లు కర్ణాటక పోలీసులు సీజ్ చేశారు. పక్క రాష్ట్ర పోలీసులు ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లను సీజ్ చేస్తుంటే ఇక్కడి పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ కన్వీనర్ చలపతి, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, క్లస్టర్ కన్వీనర్ ధనంజయ, నాయకులు పయ్యావుల మోహన్, అనిల్,కొత్తపల్లి మహేంద్ర, దేవగిరి ఆంజనేయులు, ఎస్సీ నాగరాజు, నర్సరీ సీనా, గోరంట్ల వెంకటేశులు, గోవిందా కావలి రాము, కావలి ప్రభాకర్, నవీన్, సంగప్ప, సైకిల్ షాప్ హనుమంతు, లింగ దహళ్ తిప్పేస్వామి, గోవిందు, గోరంట్ల వెంకటేశులు, లేపాక్షి, నేమకల్ రమేష్, హనుమంతు రెడ్డి, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా కళ్యాణ మహెూత్సవం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం మండలం ముదిగల్లు సమీపంలోని రామప్ప కొండపై రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ఆదివారం కార్తీక మాసం సందర్భంగా శ్రీ లలితా సుందరేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహెూత్సవం మేడ, మేడం వంశోద్భవులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు శ్రీ లలితా పీఠం వ్యవస్థాపకులు శ్రీ గురు మేధా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ మామిళ్ళపల్లి జగన్మోహన్ శర్మ చే శ్రీ లలిత సుందరేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహెూత్సవం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు ఇంటి వద్ద నుంచి తెచ్చిన వడిబియాన్ని అమ్మవారికి సమర్పిం చారు. భజన కార్యక్రమం నిర్వహించారు. కుంకుమార్చన చేపట్టారు. మధ్యాహ్నం కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వ హించారు. ప్రతి ఏటా జరిగే ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం పట్టణంతో పాటు ముదిగల్లు, ఒంటిమిది , దేవాదులకొండ, బోరంపల్లి, మల్లిపల్లి, కోడిపల్లి తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - శింగనమల : మండల ప్రజలందరు ఈనెల 15వ తేదీన ప్రత్యేక విద్యుత్ అదాలత్ గార్లదిన్నె సబ్ స్టేషన్ నందు మంగళవారం ఉదయం 11,30 గంటల నుండి 1.30 వరకు ప్రత్యేక విద్యుత్ అదాలత్ ఉంటుందని,శింగనమల మండల ప్రజలు సద్వినియం చేసుకోవాలని ఏఈ విజయకుమార్ తెలిపారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే వినియోగదారులు పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు. ఈ అదాలత్ కు అధ్యక్షులు రామ్మోహన్ రావు,సాంకేతిక సభ్యులు అంజనీ కుమార్, స్వాతంత్ర సభ్యులు ఈశ్వరమ్మ హాజరవుతారనితెలిపారు.

కాలనీలో మౌళిక వసతులు కరువు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలం పరిధిలోని హవళిగి, తిమ్మాపురం గ్రామాల్లో ఆదివారం జగనన్న కాలనీలనులి సందర్శించి జనసేన పార్టీ మండల అధ్యక్షులు టీ గోపాల్ జగనన్న కాలనీలోకనీస మౌలిక సదుపాయాలు విద్యుత్, త్రాగు నీరు, సిసి రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేవని, కొందరు లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలను తిరిగి ప్రభుత్వం కి ఇచ్చామని అక్కడ ప్రజలు తెలియజేసారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వారు కోరారు.ప్రధాన కార్యదర్శులు రాజు,లోకేష్, కార్యదర్శులు ప్రసాద్, మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు సీపీఐలో చేరిక

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : అనంతపురం రూరల్ పరిధిలోని ఎ నారాయణపురం గ్రామ పంచాయతీకి చెందిన 20 కుటుంబాల ప్రజలు సీపీఐలో చేరారు.ఈమేరకు ఆదివారం ఆపార్టీ నగర సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు సంతోష్ కుమార్ నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీపీఐ సిద్ధాంత పరమైన ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని అన్నివర్గాల ప్రజల్లో పార్టీనీ బలోపేతం చేయాలని సంతోష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ అనుబంధం డీ హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, సీపీఐ నగర్ కార్యవర్గ సభ్యుడు మున్నాఫ్,నాయకులు మోహన్ కృష్ణ, రమణ,శ్రీకాంత్,లిఖిల్, షకీల్,ఆనంద్ తదితరులు పాల్గన్నారు.

ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలో మోదీనాబాద్‌కు చెందిన విజయ్ కుమార్, సుజాత కుమార్తె సిరి వయసు (4సం)మెదుడు వాపుతో బాధపడుతూ గతంలో కూడా ఆపరేషన్ చేయించామని మరోసారి పాప ఇబ్బంది పడుతుందన్న పాప మందులకు శాసనసభ్యులు వై.వెంకట రామిరెడ్డి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

విశాలాంధ్ర-తాడిపత్రి : స్థానిక రోటరీ క్లబ్ కార్యాలయంలో ఆదివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు షాకీర్ భాష మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కలలు నెరవేర్చడానికి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్పెల్ బి, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కిషోర్, బాలు, పివి సుబ్రహ్మణ్యం, రమేష్ బాబు, రామసుబ్బారెడ్డి, ఇస్మాయిల్, రామయ్య, నజీర్ అహ్మద్, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఉమామహేశ్వరి,కౌసర్ లు పాల్గొన్నారు.

కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-యాడికి : యాడికి సీని యర్ తెలుగుదేశం నాయకులు చింతా ఆంజనేయులు శనివారం మృతి చెందగా ఆదివారం ఆయనకు తెలుగుదేశం మండల నాయకులు నివాళులర్పించారు. తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చింతా ఆంజనేయులు తెలుగుదేశం పార్టీకి సేవలు చేశారని, ఆయన లేని లోటు తెలుగుదేశానికి ఉంటుందన్నారు. ఈ సంద ర్భంగా ఆంజనేయులు కుటుంబానికి మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య రూ.5వేల రూపాయలు, గొర్తి రుద్రమ నాయుడు 2500/రూపాయలు, మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణ 2500/రూపాయలు మొత్తం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య,రుద్రమ నాయుడు, దడియాల ఆదినారాయణ, చాకలి వెంకటరాముడు, తదితరులు ఉన్నారు.

జగనన్న ఇల్లు పేదల కన్నీళ్లు

విశాలాంధ్ర-యాడికి : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు జగనన్న ఇల్లు పేదల కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా యాడికి, పెద్దవడుగూరు పెద్దపప్పూరు మండలాలలో ఆదివారం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు.యాడికి మండలంలోని చందన రోడ్డు పిన్నేపల్లి రోడ్డు గుడిపాడు నిట్టూరు రాయల్ చెరువు గ్రామాలలోని జగనన్న ఇళ్లకు కేటాయించిన స్థలాలను తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీకాంత్ రెడ్డి,యాడికి మండల ఇంచార్జ్ సునీల్ కుమార్, పరిశీలించి కదిరి శ్రీకాంత్ రెడ్డి ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జ్ సునీల్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని 14 పంచాయతీలకు గాను కేవలం 9 పంచాయతీల్లోనే స్థలాలు కేటాయించారన్నారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి అధికారులను వివరాలను కోరగా యాడికి మండలంలో ఇళ్ల నిర్మాణాలు ఇంకా మొదలు పెట్టలేదని, రెండవ దశలో వీటిని నిర్మాణం చేపడతామని తెలిపారన్నారు.ప్రభుత్వం వచ్చి మూడేళ్లు అవుతుందని మొదటి దశ ఇల్లే ప్రారంభం కాకపోతే రెండవ దశ ఇల్లు ఎప్పుడు ప్రారంభమైతాయని మండిపడ్డారు.ఈ అవినీతిపై ప్రభుత్వం స్పందించకపోతే పూర్తిస్థాయిలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణ ఇంచార్జ్ నరసింహ చారి, యాడికి ఉపాధ్యక్షులు జాకీర్ హుస్సేన్,ముఖ్య నాయకులు కిరణ్, మణికంత, కొండా శివ,అయూబ్‌దస్తగిరి,నరేష్,మహేంద్ర, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రహదారిపై ప్రయాణికుల కష్టాలు

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల పరిధిలోని కరక్కముకల నుండి పాల్తూరు గ్రామానికి వెళ్లె మూడు కిలోమీటర్ల బిటి రహదారి నిర్మాణం జరుగుతుంది. అయితే రహదారి పనులు కాంట్రాక్టు అధికారులు పనులు నిలిపివేశారు.వాహన దారులు మాత్రం నిత్యం ఇబ్బందులు పడుతు రహదారి పై ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి రహదారి నిర్మాణం పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 14, నవంబర్ 2022

ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నేడు ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా సెలవు దినాలలో కూడా తరగతులు నిర్వహించడం దారుణమని, వెంటనే ఆయా పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఏ జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని నాగులూరులో గల పిసిఎంఆర్ పాఠశాలకు వెళ్లారు. అక్కడ తరగతులు నిర్వహిస్తున్న తీరుపై విద్యార్థి సంఘం నాయకులు మండిపడ్డారు. సెలవు దినాల్లో తరగతులు నిర్వహించడం ఏంటి అని ప్రశ్నించడంతో... అక్కడే ఉన్న తల్లిదండ్రులను రెచ్చగొట్టి మాపై నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడే విధంగా చేయడం సరియైన పద్ధతి కాదని తెలిపారు. ఇలాంటి సంఘటనలలోనే విద్యార్థులు ఒత్తిడికి గురై, ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు మరిచిపోయారా? అని వారు ప్రశ్నించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాధికారులు నిద్రమత్తులో ఉండడంతోనే, నేడు పట్టణములోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఇష్టారాజ్యంగా సెలవు దినాల్లో కూడా క్లాసులు నిర్వహించడం దారుణం అన్నారు. ఇకనుంచి నైనా అధికారులు మేల్కొని, సెలవు దినాల్లో తరగతులు నిర్వహించకుండా గట్టిగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ఇలాంటి విద్యాసంస్థలపై ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ పట్టణ, అధ్యక్ష కార్యదర్శులు శంకర, హరికృష్ణ,నాగేంద్ర, అజయ్, బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న మురుగు నీరు

విశాలాంధ్ర- బత్తలపల్లి: చిన్నపాటి వర్షం వస్తే అక్కడ చెరువును తలపిస్తుంది. వచ్చిన నీరు అంతా అక్కడే నిలువ చేరుకొని మురుగునీరుగా మారి ఇళ్ల మధ్యలో దోమలకు ఆవాసంగా నిలుస్తుంది. స్థానికంగా ఉన్న విద్యాధరి పాఠశాల వెనుక భాగంలో వర్షపు నీరు నిల్వ చేరడంతో చెరువులు తలపిస్తూ రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తుంది. ధర్మవరం రోడ్డు నుంచి ఆ కాలనీలకు ముందర వెళుతున్న రహదారిలో వర్షపు నీరు భారీ సంఖ్యలో నిలవడంతో ఆ నీటిలోనే రాకపోకలు సాగిస్తున్నారు. దాదాపుగా 500 కుటుంబాలకు పైగా సమీపంలో నివసిస్తున్నాయి.ప్రస్తుతం వర్షపు నీరు నిలువ చేరుకొని దుర్వాసన వెదజల్లుతుందని చుట్టుపక్కల నివాసముంటున్న వారు వాపోతున్నారు. పగలు, రాత్రి సమయంలో చిన్న పిల్లలు పాఠశాలకు వెళ్లాలన్నా బురదలో నీటిలోనే నడుచుకుంటూ రావాలన్నారు. వృద్ధులు అక్కడికి వచ్చి చాలామంది బురదలో పడి ఇబ్బందులు పడ్డారని పలుసార్లు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లినా లాభం లేదన్నారు. బురద కుంట ను స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వచ్చి పరిశీలించి వీటికీ వెంటనే ప్రత్యామ్యాయంచూపించాలని ఆదేశించినప్పటికీ కూడా పంచాయతీ, ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా ఎమ్మెల్యే మాటలను బేఖాతరు చేస్తున్నారు. నాలుగు రోడ్ల కూడలికి కూతవేటు దూరంలో ఉన్న ఈ మురికిగుంటపై ఉన్నత అధికారులు దృష్టి సారించి నీరు నిల్వ లేకుండా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు యువతే కీలకం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణము నందు ఆదివారం పరిగి మండలం మోదా పంచాయతీకి సంబంధించిన తెలుగు యువత నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మపై గత వారం రోజుల క్రితం సీబీఐ అధికారులు సోదాలు జరపగా మనోధైర్యం నింపుతూ పరామర్శించిన,టీడీపీ యువత మరియు కార్యకర్తలు. ఎమ్మెల్సీ ఎన్నికలకు యువత డిగ్రీ పూర్తి చేసుకున్న వారు ఓటు నమోదు చేసుకొని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలవడానికి కృషి చేయాలని ఆమె తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు చేయించాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

త్రాగునీటి శాశ్వత పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - అగళి : మండలపరిధిలోని రామాపురం గ్రామానికి శాశ్వత నీటి సమస్య పరస్కారానికి చర్యలు చేపట్టారు. రామాపురం గ్రామానికి సంబందించిన రక్షిత మంచి నీటి పథకం బోర్ కు ట్రాన్స్ఫార్మర్ ను అగళి చెరువులో ఏర్పాటు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ ట్రాన్స్ఫార్మర్ నీటిలో మునగడం తో ఆగ్రామానికి నీటి సమస్య ఏర్పండింది ప్రత్యామ్నంగా పంచాయతీ అధికారులు రెండు రోజులకోమారు ఆగ్రామానికి నీరు అందేలా చర్యలు చేపట్టారు. చెరువు లో కొద్దిమేరా నీటి మట్టం తగ్గడంతో ట్రాన్సఫార్మర్ ను గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, ఉప సర్పంచ్ మంజునాథ్, వార్డు సభ్యులు నంజమ్మ, జయప్రకాష్, లైన్ మెన్ ఉమాపతి సబ్ స్టేషన్ ఆపరేటర్ లక్ష్మా నాయక్ వాటర్ మ్యాన్ లు క్రిష్ణ లు ట్రాక్టర్ సహాయంతో ట్రాన్స్ ఫార్మర్ ను చెరువు నుంచి గట్టుకు చేర్చి మరమ్మత్తు చేయించి రామాపురం గ్రామానికి శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని కోట మున్సిపల్ హైస్కూల్లో ఆదివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శంకరా కంటి ఆసుపత్రి బెంగళూరు జిల్లా ఆంధోత్వ నివారణ సంస్థ వారి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమునకు విశేష స్పందన రావడం పట్ల రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణమూర్తి, రామకృష్ణ, కోశాధికారి జయసింహా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ శిబిరానికి శంకరా కంటి ఆసుపత్రి కంటి వైద్యులు డాక్టర్ కృత్తిక వైద్య చికిత్సలను అందించి, కంటిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను రోగులకు వారు తెలియజేశారు. ఈ శిబిరానికి క్యాంపు చైర్మన్గ నరేంద్ర రెడ్డి,రవాణా సౌకర్య దాతలుగా కీర్తిశేషులు కే ఉలిక్కి రెడ్డి కుమారుడు కె రామచంద్రారెడ్డి, వారి మిత్రులు, క్యాంపు దాతలుగా కీర్తిశేషులు గోరకాటి పుల్లమ్మ కీర్తిశేషులు గోరకాటి పెద్దారెడ్డి ల జ్ఞాపకార్థం వీరి కుమారులు గోరకాటి రఘునాథరెడ్డి, క్యాంపు చైర్మన్గా నరేందర్ రెడ్డి వ్యవహరించారు. అనంతరం కృష్ణమూర్తి,రామకృష్ణ, జయసింహలు మాట్లాడుతూ రోటరీ క్లబ్బు దేశ, రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఇందులో భాగంగానే ధర్మారంలో కూడా రోటరీ క్లబ్ ప్రతి సంవత్సరం అన్ని వర్గాల వారికి వివిధ రకాల సేవలను అందించడంలో గల తృప్తి ఎంతో ఉందని వారు తెలిపారు. ఈ శిబిరానికి 385 మంది కంటి రోగులు పాల్గొనగా, కంటి ఆపరేషన్లకు 252 మంది ఎంపిక కావడం జరిగిందన్నారు. కంటి ఆపరేషన్లు కూడా బెంగళూరుకు తీసుకొని వెళ్లి, ఉచితంగా ఆపరేషన్లు చేయించి, తదుపరి కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తదుపరి కంటి డాక్టర్ కృతిక, పిఆర్వో శివ ప్రకాష్, దాతలు గోరకాటి రఘునాథరెడ్డి లను ఘనంగా సన్మానించారు. కంటి ఉచిత వైద్య శిబిరం పట్ల కూడా ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. సత్రశాల ప్రసన్న కుమార్, రత్నశేఖర్ రెడ్డి, రమేష్ బాబు,శివయ్య,సుదర్శన్ గుప్తా, బండారు చలం,గట్టు హరినాథ్,ఉట్టి నాగరాజు,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం దిశగా మన ప్రభుత్వం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల పరిధిలోని మునిమడుగు పంచాయతీలోని అమ్మవారి పల్లి గ్రామమునందు ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి గడపగడపకు వెళుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకంలో లబ్ధిదారులకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని పలకరిస్తూ గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులు డ్రైనేజీలు ఇంటి పట్టాలు, గృహ నిర్మాణాలు కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే గృహ నిర్మాణ శాఖ వారికి ఆదేశాలిస్తూ ఇంటి పట్టాలు గృహాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయనతో పాటుగా స్థానిక సర్పంచ్ అశ్వత్థప్ప, ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి,జడ్పిటిసి శ్రీరాములు, ఎంపీటీసీ వైస్ ఎంపీపీ చంద్రకళ, వైఎస్ఆర్సిపి నాయకుడు పొగాకు రామచంద్ర, మునిమడుగు శ్రీనివాసులు, ఎంపీడీవో శివశంకరప్ప, విద్యుత్ శాఖ అధికారులు సచివాలయ సిబ్బంది .వైస్ ఎంపీపీ రామాంజనేయులు, సర్పంచులు శ్రీకాంత్ రెడ్డి నాగమూర్తి ఎంపీటీసీలు నాయకులు .ప్రసాద్ రెడ్డి, కృష్ణారెడ్డి .బయపరెడ్డి నరసింహప్ప, ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ప్రైవేటు బస్సు

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి లోని నవోదయ ఎదురుగా కొడికొండ చెక్పోస్ట్ హిందూపురం ప్రధాన రహదారిలో ఓ ద్విచక్ర వాహనాన్ని ప్రైవేటు బస్సు ఢీకొనడంతో రుద్దం మండలంలోని కొట్టాల కాలనీకి చెందిన ఎర్ర స్వామి(45) యశ్వంత్(10) అనిత(35) ముగ్గురికి తీవ్ర గాయాల పాలై చికిత్స నిమిత్తం హిందూపురం ఆసుపత్రికి ఓ ప్రైవేటు వాహనంలో తరలించినట్లు రూరల్ సీఐ వేణుగోపాల్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హిందూపురం నుండి ప్రైవేటు బస్సు అదే మార్గంలో దివ్య చక్ర వాహనం ప్రయాణిస్తుండగా లేపాక్షి నవోదయ సమీపంలో ద్విచక్ర వాహనం కుడివైపుకు వెళుతుండగా దీనిని గమనించని బస్సు డ్రైవర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఎర్ర స్వామి కి తలకు తీవ్ర గాయాలై ముక్కులో చెవిలో రక్తం వస్తుందని. యశ్వంత్ కుడికాలు పూర్తి విరిగింది అన్నారు. ఎర్ర స్వామి కూతురు హిమబిందు నవోదయలో చదువుతూ ఉందని ఆదివారం కావడంతో అమ్మాయిని చూద్దానికి కుటుంబ సభ్యులు వచ్చారన్నారు. గాయపడిన వారిని ప్రస్తుతం మెరుగైన చికిత్స నిమిత్తం బెంగళూరు ఆసుపత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆదివారం కావడంతో నవోదయ లో పిల్లను చూడడానికి వచ్చిన తల్లిదండ్రులు సీఐ వేణుగోపాల్ కు భద్రతా చర్యలు తీసుకోవాలని తెలియజేయడంతో తమవంతుగా భారీ క్రేట్లో ఏర్పాటు చేసి వేగాన్ని అదుపు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సంఘటనను చూసిన అక్కడ ఉన్న పిల్లల తల్లిదండ్రులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మానవత్వం చాటుకున్న నవోదయ సిబ్బంది తమ విద్యార్థి తల్లిదండ్రులు ప్రమాదంలో గాయాలు పాలై రోడ్డు మీద స్పృహ లేక పడి ఉంటే వెంటనే ప్రిన్సిపాల్ నాగరాజు ఉపాధ్యాయుడు వలి తమ సొంత వాహనంలో గాయాలపాలైన వారిని హిందూపురం ఆసుపత్రికి తరలించారు విద్యార్థికి తోడుగా వారి వెంట మహిళా ఉపాధ్యాయులు వెళ్లడం వారి పెద్ద మనసుకు అక్కడ ఉన్న పిల్ల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

సిపిఐ, ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో గార్మి వేడుక

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో సీపీఐ మరియు ఇన్సాబ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ముస్లిం సోదరులకు గ్యార్మీ విందు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత మరియు సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు పాల్గొని గార్నీ వేడుకలలో దువా చదివి అందరూ బాగుండాలని సిపిఐ పార్టీ అభివృద్ధికి ఇన్సాబ్ కమిటీ ద్వారా అనేకమంది ముస్లింలను పార్టీ వైపు చూపడానికి వారు అనుసరిస్తున్నటువంటి మతాను చారు ప్రకారం గార్మి వేడుకలు చేయడం ఆచారంగా ఉందని, అందువలన గార్నీ వేడుకలు ఏర్పాటు చేశామని, ముఖ్యఅతిథిగా సవిత ను ఆహ్వానించి దువా చదివించి ఆమెకు సంఘీభావంగా మహిళలు ఆమెను ఘనంగా సన్మానించారు. ఆమె అందరినీ ఆప్యాయతగా పలకరిస్తూ ముస్లింలకు నా వంతు కృషి చేస్తానని, నాకు సిపిఐ పార్టీ మద్దతుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్ సాబ్ కమిటీ చైర్మన్ జాఫర్, పట్టణ కన్వీనర్ వెంకటేశులు,కన్వీనర్ నరసింహ,పట్టణకో కన్వీనర్ మల్లికార్జున, సోమందేపల్లి సిపిఐ నాయకులు ఆమెతోపాటుగా ప్రసాద్,అనసూయమ్మ, నరసింహ మూర్తి,ఫజురుల్లా ఖాన్, షఫీ షబ్బీర్, ఉల్లా ఖాన్, సూరి, ఇర్ఫాన్, నరేంద్ర ,బాబ, జబీవుల్లా, కలందర్ ఖాన్, మహేష్, షావలి, ఫిరోజ్ ఖాన్, భక్తర్, ఫయాజ్ ఖాన్, అప్పి, నూర్, ఫజ్లు, మరియు స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం నందు ఆదివారం గ్రంథాలయ అధికారి భోజ్జే నాయక్ ఆధ్వర్యంలో ముదిగుబ్బ ఎస్సై హేమంత్ కుమార్ 55వ జాతీయ గ్రంథాలయ పోస్టర్లను విడుదల చేశారు.సోమవారం నుండి 14 తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు జరిగే 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విద్యార్థులు ప్రజలందరూ ఈ వారోత్సవాల్లో పాలుపంచుకొని విజయవంతం చేయాలని ముదిగుబ్బ గ్రంథాలయ అధికారి భోజ్జే నాయక్ తెలపారు.

చట్టాలపై అవగాహన అవసరం

విశాలాంధ్ర - నల్లచెరువు రూరల్: రాజ్యాంగంలో మహిళలకు, బాలికలకు ఉన్న హక్కులను న్యాయం ద్వారా సంపాదించు కోవడానికి మొదట బాలికలకు న్యాయ సేవలు పైన అవగాహన కలిగి ఉండాలని కదిరి సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. ఆదివారం కదిరి మండలంన్యాయ సేవ అధికార సంస్థ ద్వారా ఆదర్శ పాఠశాల బాలికలు పలువురు జడ్జిలతో కలిసి న్యాయ సేవలు, బాలికలకు రాజ్యాంగంలో కలిగి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయాధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాలికలు, మహిళల సంరక్షణ కోసం ప్రవేశపెట్టిన దిశా చట్టంపై పూర్తిస్థాయిలో బాలికలు అవగాహన కలిగినప్పుడే చట్టాలను సద్వినియోగం చేసుకునే వీలు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ దిశ యాప్ డౌన్లోడ్ చేసుకొని ఉండాలన్నారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో బాలికలకు బాల్య వివాహాలు జరుగుతున్నాయని. బాలికలు చదువుకునేటప్పు డే బాల్యవివాహాలను నివారించడానికి వీలుంటుందన్నారు. కళాశాలలోనూ జూనియర్స్ పై సీనియర్ చేసేది కూడా నేరమని బాలికలు టీజింగ్ పై కూడా అవగాహన ఉండాలన్నారు. పీఈటి హరిప్రసాద్ రెడ్డి హాస్టల్ వార్డెన్ టీచర్స్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి సెలవు పాఠకులకు తప్పని తిప్పలు

విశాలాంధ్ర-బత్తలపల్లి : స్థానిక గ్రంథాలయానికి ఆదివారం సెలవు ప్రకటించారు. దీంతో పాటకులకు తిప్పలు తప్పడం లేదు. బత్తలపల్లి లోని గ్రంథాలయానికి ప్రతి శుక్రవారం సెలవు దినముగా ప్రకటించాలని ఉన్న తాధికారులు ఆదేశాలు అందాయి కానీ క్షేత్ర స్థాయిలో దానికి విరుద్ధంగా జరుగుతుంది.ఎప్పుడు పడితే అప్పుడు అధికారిని విధులకు దుమ్మా కొడుతూ గ్రంథాలయానికి వేయడంతో ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం బాలల దినోత్సవం ఉన్నప్పటికీ ముందు రోజు ఆదివారం కావడంతో విద్యార్థులు వివిధ పుస్తకాల కోసం పత్రికల కోసం వచ్చి నిరాశతో వెనుక తిరిగి వెళ్లారు. అందులో కూడా ప్రభుత్వ కార్యాలయాలకు ప్రైవేట్ కార్యాలయాలకు ఆదివారం సెలవు కావడంతో పాఠకులు గ్రంథాలయానికి కూడా ఎక్కువమంది వెళ్లి అక్కడ పత్రికలు చూడడం వినోదాల పుస్తకాల చూడడం వంటివి చేస్తుంటారు. ఉన్నతాధికారులు వీటిపై దృష్టి సారించి విధులకు సక్రమంగా చూడాలని పాఠకులు కోరుతున్నారు.

అవినీతి అక్రమాలపై విచారణ జరిపించండి

విశాలాంధ్ర-ఓబుల దేవర చెరువు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి పనికి ఓ రేటు అన్నచందంగా మారిందని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చలపతి నాయుడు విమర్శించారు. మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో ప్రధానంగా ఇంచార్జ్ తహసిల్దార్ కొనసాగుతున్నారు. అలాగే సిబ్బంది లేకపోవడంతో ఇంచార్జ్ తహసిల్దారు కు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆయన అన్నారు. ప్రధానంగా కార్యాలయానికి వెళ్లే సామాన్య ప్రజలు వారికి భారీ స్థాయిలో ముడుపులు చెల్లించలేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్, డిప్యూటీ తాహసిల్దార్, సీనియర్ నాయకులు, జూనియర్ సహాయకులు అన్ని పోస్టులు ఖాళీగా ఉన్న కారణంగా ఇన్చార్జి తాహసిల్దార్ శ్రీధర్ అన్ని తానై వ్యవహరిస్తూ సామాన్యులకు పలు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యాలయంలో ఏదైనా పనులు కావాలంటే ముడుపులు చెల్లించాల్సిందేనని, అలా చెల్లించిన పక్షంలో వారి పనులు నెలలు తరబడి పెండింగ్లో ఉంటాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి తహసిల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టు భర్తీ చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న తహసిల్దార్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

వ్యాదులకు ఉచిత పరీక్ష

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఎస్ఎల్వి మార్కెట్, పాత బస్టాండ్ వద్ద గల శ్రీ అమృత సాయి హాస్పిటల్ లో ఆదివారం నిర్వహించిన బిపి అండ్ షుగర్ వ్యాధులకు ఉచితంగా డాక్టర్ ఎం.సాహిద్..ఎండి వారు నిర్వహించారని, ఇందుకు మంచి స్పందన రావడం జరిగిందని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ జి.మహేశ్వరి తెలిపారు. డాక్టర్ సాహిద్ ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. తదుపరి బీపీ, షుగర్ వ్యాధుల నియంత్రణలో తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు.మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్వరి మాట్లాడుతూ ఈ ఉచిత పరీక్షలకు 80 మంది రోగులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సోమవారం గైనకాలజిస్ట్ ఎస్.రాధ చే కూడా ఉచితంగా పరీక్షలు, స్కానింగులు కూడా నిర్వహిస్తామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.స్త్రీలకు సంబంధించిన అన్ని రకముల వ్యాధులకు ప్రత్యేకంగా చూడబడునని తెలిపారు.

స్పందించిన అధికారులు

విశాలాంధ్ర-బత్తలపల్లి : పెను ప్రమాదం తృటిలో తప్పింది.11 కె.వి విద్యుత్తు లైను తెగి వైర్లు తారు రోడ్డుపై పడడంతో వాహనదారులు గమనించి వెంటనే వాహనాలను నిలిపారు. బెంగళూరు- తాడిపత్రి ప్రధాన రహదారి పైన నిత్యం రద్దీగా ఉండే దారిలో విద్యుత్ తీగలు పడడంతో వాహన చోదకులు గమనించి వెంటనే వాహనాలను ఆపి ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఈ విషయాన్ని సంబంధిత విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు స్పందించి స్థానిక లైన్మెన్ నారాయణస్వామి నాయక్ సకాలంలో చేరుకునే విద్యుత్తు సరఫరాను నిలిపివేసి వెంటనే తీగలను తప్పించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు వీటితో వాహనదారులు గ్రామస్తులు ఊపిరి బిల్చుకున్నారు. ఇటీవల విద్యుత్తు పనులు జరగడంతో నాసిరకం వైర్లను అధికారులు వాడటం వల్లే ఇలా జరిగిందని పలువురు వాపోతున్నారు.ఇప్పటికే విద్యుత్తు వైర్లు తెగిపడే పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయిన విషయం కూడా తెలిసినదే వీటిపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పొందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పశు వైద్యశాల మూత

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని పశు వైద్యశాలకు దారి లేకుండా పోయింది. అతి పురాతనమైన బురుజు గత పది నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు కూలిపోయి పశు వైద్యశాలకు దారి లేకుండా పోవడంతో ఇక్కడికి డాక్టర్లు గాని, సిబ్బంది కానీ పశు వైద్యశాలకు రారని మండలంలోని పలు గ్రామాల పశువుల కాపరులు తెలిపారు.తమ పశువులను చికిత్స కోసం పశు వైద్యశాలకు తోలుకెళ్తే అక్కడ డాక్టర్లు గాని, సిబ్బంది గాని ఎవ్వరూ ఉండరని, ఉన్నా తమ పశువుల రోగాలకు సరిపడా మందులు లేవని తిరిగి వెనక్కి పంపించేస్తున్నారని తమ పశువులు అనారోగ్యంతో కళ్ళముందే తమ పశువులు మృతి చెందుతున్న చూసి కన్నీరు పెట్టడమే తప్ప ఏమీ చేయలేకపోతున్నామని పశువుల కాపరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పై అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పశు వైద్యశాలకు దారి వసతి కల్పించి పశు వైద్య సిబ్బందిని నియమించి పశువులు అనారోగ్యాలతో మృతి చెందకుండా వాటిని రక్షించాలని మండలంలోని పలు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

ఆదెమ్మ మృతికి ఘన నివాళులు

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు కే సోమశేఖర్ తల్లి కే ఆదెమ్మ(80) సంవత్సరాలు శనివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందింది. ఆదెమ్మ మృతదేహానికి తెలుగుదేశం వైయస్సార్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాత్రికేయులు మిత్రులు పూల మాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. సోమశేఖర్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని లింగశెట్టిపాళ్యం సచివాలయము నందు తొమ్మిదవ వార్డులో నివసిస్తున్న కృష్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. అవార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కుటుంబములోని మృతురాలు కుమార్తె అశ్వినికి వైయస్సార్ బీమా కింద పదివేల రూపాయల తక్షణ సహాయ నగదును అందజేశారు.వార్డ్ వెల్ఫేర్ కార్యదర్శివలి,వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లే

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పేద ప్రజలకు ప్రభుత్వం చేసింది శూన్యమేనని,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ఎన్నికల్లో అడిగిన పాపానికి ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని జనసేన పార్టీ నాయకులు లింగాల ప్రకాష్ రెడ్డి, జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం బెస్త శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి గుడ్లూరు రామాంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు"జగనన్న ఇల్లు-పేదలందరికీకన్నీళ్లు"అనే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని జగనన్న కాలనీ కిట్కో అపార్ట్మెంట్స్ లో పేదలకు ఇచ్చే ఇళ్లను వారు పరిశీలించారు.బత్తలపల్లి మండల కన్వీనర్ రవి,రాజు,ప్రకాష్, కోటికి రామాంజి, పేరూరు శ్రీనివాసులు,మీసాల ఆది,శ్రీరాములు, కార్పెంటర్ రాజు, దామోదర్,ప్యాదండి వెంకటేష్, కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పరిగి: కనీస వసతులైన రోడ్లు, డ్రైనేజీలు ఇతర సదుపాయాలను కల్పించకపోతే రాబోయే ఎన్నికలలో ప్రజలే గుణపాఠం నేర్పుతారని జనసేన మండల అధ్యక్షుడు సురేష్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పరిగి మండలం ఎర్రగుంట గ్రామంలో కనీస సౌకర్యాలు లేని చోట వంక పక్కన ప్రభుత్వం 36 మంది కి ఇంటి పట్టాలు ఇచ్చి జగనన్న సొంత ఇల్లు సాకారం నెరవేరుస్తామని స్థానిక నాయకులు ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు తప్ప సంవత్సరాలు గడిచిపోతున్న ఒక్క ఇటుకను కూడా పెట్టలేదని, స్థానిక ఎమ్మెల్యే మాల గుండ్ల శంకరనారాయణ మంత్రిగా పనిచేసిన కూడా ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని,కనీస సౌకర్యాలు అయినటువంటి రోడ్లు, డ్రైనేజీలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని వచ్చే ఎన్నికలలో ప్రజలే విరిగి బుద్ధి చెప్తారని ఆయన పేర్కొన్నారు.

విశాలాంధ్ర - హిందూపురం : మునిసిపల్ పరిధిలోని కొల్లకుంట,మనేసముద్రం దగ్గర గల జగనన్న కాలనీలను,జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల ఉమేష్, పట్టణ అధ్యక్షుడు కొల్లకుంటశేఖర్ ఆదివారం పరిశీలించారు.హిందూపురం మండల అధ్యక్షుడు చక్రవర్తి,జనసేన పార్టీ సీనియర్ నాయకులు మల్లెపూల మధు,యమ్ యమ్. మంజునాథ్, నాయకులు, జన సైనికులు దిలీప్, రాజేష్,మనోహర్,లింగరాజు,మోహన్, హర్షవర్ధన్ రెడ్డి, పవన్ కుమార్, కిరణ్,విజయ్, అజయ్, డి జె సోము, పృథ్విరాజ్,పని కుమార్,పవన్ కుమార్ తోపాటు నాయకులు జన సైనికులు పాల్గొన్నారు.

వైద్య అధికారినికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని రాయలచెరువు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్య అధికారిని సుహాసిని ని ఆదివారం ఘనంగా సన్మానించారు. గత కొన్ని సంవత్సరాల నుండి రాయల్ చెరువు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్య అధికారిని సుహాసిని కి ఉన్నత చదువులకై తిరుపతికి వెళుతున్న సందర్భంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు వైద్య అధికారిని సుహాసిని చేసిన సేవలకు గాను పూలమాలలతో శాలువాలు కప్పి సన్మానించారు. గ్రామ ప్రజలు మాట్లాడుతు పేద ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, సుహాసిని లాంటి మంచి వైద్యురాలు హాస్పిటల్ వదిలి వెళుతున్నందుకు ఒక రకంగా బాధగా ఉందని,వైద్య అధికారిని కి ఉన్నత విద్య చదవడానికి అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉందని, ఆమె ఉన్నత విద్యను అభ్యసించి పేదవారికి అందుబాటులో ఉండి మంచి సేవలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. వైద్యాధికారి అప్పయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు,ఆరోగ్య ఆశా కార్యకర్తలు,వేలూరు రంగయ్య, పరిమి విక్రమ్,లయన్ రవికుమార్,శెట్టి కూచి సూర్యనారాయణ, పాల్గొన్నారు.

నంది అవార్డు కైవసం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ఆదివారం జరిగిన వాక్ దేవి సంస్థ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన పోటీలను నిర్వహించారు. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం ఎల్ పి సర్కిల్ కు చెందిన వినాయక డాన్స్ కంపెనీ గురువులు అమర్, శ్రీలేఖ వారి శిష్య బృందం 11 మంది క్లాసికల్ ఫోక్ సాంగ్స్ లలో మంచి ప్రతిభ చూపి నంది అవార్డులను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా యలహంక ఎమ్మెల్యే చేతుల మీదుగా గురువులతో పాటు శిష్య బృందం కూడా ఈ అవార్డును అందుకుంటూ ఘనంగా వారిని సత్కరించారు. అనంతరం అమర్ శ్రీలేఖలు మాట్లాడుతూ ధర్మవరంలో కొన్ని సంవత్సరాలుగా క్లాసికల్, ఫోక్ సాంగ్స్ను ఆసక్తిగల విద్యార్థులకు నేర్పించడం జరుగుతోందని, మంచి ప్రతిభను జిల్లా,రాష్ట్ర స్థాయిలలో కూడా మంచి గుర్తింపు లభించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. నంది అవార్డులు కైవసం చేసుకోవడం పట్ల శిష్య బృందం తల్లిదండ్రులు గురువులకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.